**Publication: Andhra Bhoomi** **Date: Monday, 22nd December, 2014**

**Edition: Vijayawada**

# విద్యార్థుల్లో సృజనాత్మకతను ఆవిష్కరిస్తున్న ఇండియా ఫస్ట్‌లైఫ్ ఇన్స్యూరెన్స్

**ఆంధ్రభూమి బ్యూరో**

విజయవాడ, డిసెంబర్ 21: వినూత్న ఆలోచనలతో కూడిన విద్యార్థుల సృజనాత్మక సామర్థ్యాన్ని వెలికి తీసేందుకు ఇండియా ఫస్ట్‌లైఫ్ ఇన్స్యూరెన్స్ హ్యాపీ ఇండియా అనే కార్యక్రమం ద్వారా కృషి చేస్తోందని ఇండియా ఫస్ట్ నేషనల్ హెడ్ సతీష్ బాబు పేర్కొన్నారు. విజయవాడ వన్‌టౌన్ ఆర్‌ఆర్ వీధిలోని ఆంధ్ర బ్యాంక్ జోనల్ కార్యాలయం ఆవరణలో రెండవ దశ హ్యాపీ ఇండియా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణ, నలంద, రవీంద్రభారతి, విఎస్ సెయింట్ జోన్ స్కూళ్ల నుంచి 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. సతీష్‌బాబు మాట్లాడుతూ ఆంధ్ర బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయన్నారు. దేశ వ్యాప్తంగా 15 నగరాల్లో పాటుగా విజయవాడలో ఈ కార్యక్రమం శని, ఆదివారాల్లో కొనసాగుతుందన్నారు. విజయవాడ పరిసరాల నుంచి అనేక మంది విద్యార్థులు ఈ పోటీలకు ఎంపికైనారన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థుల నుంచి వారి వినూత్న ఆలోచనలు, పరిష్కారాలను స్వీకరించి వారిని డిసెంబర్ 22 వరకు దేశ వ్యాప్తంగా 25 ఆలోచనా టీంలను ఎన్నిక చేయడం జరుగుతుంది. ఈ 25 ఆలోచనా బృందాలను రూ. 25వేల చొప్పున అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర బ్యాంక్ ఎజిఎం ఎస్‌వి కృష్ణారావు, ఎజిఎంలు ఎస్ఎస్ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

A Joint Venture of Bank of Baroda, Legal & General, Andhra Bank